ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 26 ] [ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4

Total No. of Questions : 26 ] [ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 442-L (RS)**

**Code No. : 442-L (RS)**

# ಡಿ.ಎಲ್.ಎಡ್. ದ್ವಿತೀಯ ವರ್ಷ

# D.El.Ed. SECOND YEAR

## ಶಿಕ್ಷಣ

## EDUCATION

# ರೂಢಿಯಾಗಿ ಶಿಕ್ಷಣ

# EDUCATION AS PRACTICE

(ತೆಲುಗು ಭಾಷಾಂತರ)

( Telugu Version )

**(ಪರಿಷ್ಕೃತ ಪಠ್ಯವಸ್ತು)**

**(Revised Syllabus)**

ದಿನಾಂಕ : 11. 12. 2018 ]

Date : 11. 12. 2018 ]

ಸಮಯ : ಮಧ್ಯಾಹ್ನ 2.00 ರಿಂದ 5.00 ರವರೆಗೆ ] [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 60

Time : 2.00 P.M. to 5.00 P.M. ] [ Max. Marks : 60

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*

*Register Number of the Candidate*

**భాగము – I**

కింది ప్రతి ప్రశ్నకు నాలుగు పర్యాయ జవాబులివ్వడమైనది. ఏదేని సరైన ఒక జవాబును మాత్రం ఎన్నుకుని రాయండి. ప్రశ్నలన్నియూ తప్పనిసరి : $10 \times 1 = 10$

1. గ్రామపంచాయితీల పాలనా వ్యాప్తికి ప్రాథమిక మరియు సెకండరి విద్యను చేర్చడానికిగల ప్రముఖ లక్ష్యం ఏదనగా

   (A) గ్రామపంచాయితీల బలోపేతానికి

   (B) పాఠశాల నిర్వహణను వికేంద్రీకరించుట

   (C) విద్యా శాఖ యొక్క బాధ్యతలను తగ్గించుట

   (D) ఉపాధ్యాయులను అధీనంలో ఉంచుకొనుటకు

2. కింది వాటిలో సహజ వనరుకు ఉదాహరణ ఇవి

   (A) కాలము (B) నల్లబల్ల

   (C) క్రీడలు (D) కోట

3. ఒక ఉపాధ్యాయుడు రాలు తన విద్యార్థుల మూల్యాంకనానికి 'ఓపన్ బుక్' విధానాన్ని ఎంచుకుంటాడు. అయిన వారి ముఖ్య ఉద్దేశం

(A) పరీక్షలను సులభతరం చేయుట

(B) మూల్యాంకనానికి వివిధ పద్ధతులను అలవరచుకొనుట

(C) విద్యార్థులు సులభంగా జవాబులు రాయుటకు సహాయం చేయుట

(D) విద్యార్థుల పరికల్పనాత్మక అవగాహనను తెలుసుకొనుట

4. 'తాదాత్మ్యానుభూతి' గలవారిని ఇతరులకంటె భిన్నంగా తెలిపెడి అంశం ఏదనగా

I. ఇతరులు అడగకుండానే సాయపడుట

II. ఇతరులన వారిలాగే స్వీకరించుట

III. ఇతరుల్లో సూక్ష్మతను పెంపొందించుకొనుట

IV. ఇతరుల భావనలు, అవసరాలను తెలుసుకొనుట

*ఇందులో :*

(A) I మరియు IV (B) II మరియు III

(C) I, III మరియు IV (D) I, II మరియు III

5. పాఠ్యక్రమం విద్యార్థులలో పెంపొందించాల్సిన సామర్థ్యమేమనగా

I. ప్రశ్నించుట

II. అభిప్రాయాలను వెలిబుచ్చుట

III. బడిజ్ఞానంతో తమ అనుభవాలను సమీకరించుకుని పంచుకోవడం

IV. పాఠ్యపుస్తకం యొక్క విషయాలను పునర్ మననం చేయుట

*ఇందులో :*

(A) III మరియు IV (B) II, III మరియు IV

(C) I మరియు II (D) I, II మరియు III

6. పాఠశాల విద్యకై జాతీయ పాఠ్యక్రమ చట్రం ( NCF ) రచించు కర్తవ్యాన్ని గలిగియున్న సంస్థ

(A) NCERT (B) NCTE

(C) NUPA (D) NAAC

7. ఈ కిందివాటిలో ఏది విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యం యొక్క విభాగాంశం కాదు ?

(A) అన్వేషణాశీలత (B) లక్ష్యాత్మకం

(C) పరిణామాలను ఊహించుట (D) వివేకము

8. కృత్యాధార పద్ధతి కల్పించు అవకాశాలేవనగా

I. ఏకరూప అభ్యసన

II. ఆనందదాయక అభ్యసన

III. అనుభవదాయకమైన అభ్యసన

IV. స్వీయ-మూల్యాంకనం ద్వారా అభ్యసన

*ఇందులో :*

(A) I మరియు IV (B) II, III మరియు IV

(C) II మరియు III (D) I, II మరియు III

9. విద్యార్థులను మందగతి, వేగపూరిత అభ్యసనార్థులు అని వర్గీకరించుట సరికాదు. ఎందుకనగా,
   (A) ఇది ఫలితాంశ కేంద్రిత అభ్యసనను ప్రోత్సహించును
   (B) స్పర్ధా మనోభావనను ప్రోత్సహించును
   (C) సామర్థ్యాధారిత అభ్యసనను ప్రోత్సహించును
   (D) సహపాఠుల అభ్యసనను ప్రోత్సహించును

10. కింది వాటిలో ఏది ఉన్నతస్థాయి మానసిక కార్యంకాదు ?
   (A) సమస్యా పరిష్కారం (B) భాష యొక్క ప్రయోగం
   (C) స్మరించుట / స్మరణ (D) ప్లానింగ్

## భాగము – II

కింది ఏవేని ఐదు ప్రశ్నలకు జవాబును క్లుప్తంగా అరపేజీకి మించకుండ రాయండి : 5 × 2 = 10

11. అభ్యసనా ప్రక్రియలో 'వికసన సమీప వలయం' పాత్రను సంక్షిప్తంగా వివరించండి.
12. ఒత్తిడిని నిభాయించు నైపుణ్యంయొక్క ఘటకాంశంగా ప్రాజెక్ట్ సామర్థ్యాన్ని పెంపొందించడానికి 'బ్రెయిన్‌స్టార్మింగ్' కార్యతంత్రాన్ని ఎలా ఉపయోగించుకుంటారు ?
13. సన్నివేశాన్నొకదాన్ని ఉదాహరించడం ద్వారా ఉత్తమ పాఠశాల పంచాంగపు రెండు అంశాలను రాయండి.
14. 'సాంప్రదాయిక' తరగతి పరిసరం మరియు సహజ సిద్ధమైన అభ్యసనా పరిసరాల నడుమ రెండు తేడాలను రాయండి.
15. పాఠశాల ప్రార్థనా సందర్భం విద్యయొక్క 'కర్మాగారం నమూనా' వలె ఉండకూడదు. ఎందువలన ?
16. సృజనాత్మక వ్యక్తుల ఏదేని రెండు లక్షణాలను వివరించండి.
17. ప్రతిఫలన బోధనయొక్క ఏదేని రెండు ప్రాథమిక తత్వాలను / సిద్ధాంతలను వివరించండి.
18. కోర్సు దశలో బోధనా విన్యాసము కలిగియున్న ఏవేని నాలుగు అంశాలను పట్టీచేయండి.

## భాగము – III

కింది ప్రతి ప్రశ్నకు పర్యాయ ప్రశ్న ఇవ్వడమైనది వాటిలో (a) లేదా (b) లలో ఒకదానికి మాత్రం జవాబు రాయండి. జవాబు ఒక పేజీకి మించరాదు : 8 × 5 = 40

19. a) జాతీయ పాఠ్యక్రమ చట్రం ( NCF ) 2005 యొక్క ఆశయాలకు అనుగుణంగా కింది క్షేత్రాలలో పాఠశాల నిర్వహణ ఎలావుండాలి ? ఉదాహరణలద్వారా చర్చించండి.
   (i) పాఠశాల కాలపట్టిక (ii) క్రమ శిక్షణ

   *లేదా*

   b) పాఠశాల తన ఉద్దేశాలను సాధించాలంటె కింది అంశాల పాత్రను ఉదాహరణలతో చర్చించండి.
   (i) నిర్మాణము మరియు ప్రక్రియలు (ii) సిబ్బంది (పనివారు)

20. a) మీరు ఎంచుకున్న అభ్యసనా సంపన్మూలాన్ని 5E దశలలో ఎలా ఉపయోగించుకుంటారు ? ఉదాహరణలతో చర్చించండి.

   *లేదా*

   b) అభ్యసనా సంపన్మూలాలను ఎంపికచేసుకోవడం తోపాటు వాటిని ఉపయోగించెడి నైపుణ్యంకూడా ఉపాధ్యాయులకు తెలిపివుండాలి ఎందువలన ? ఉదాహరణలతో చర్చించండి.

21. a) విద్యార్థులు విద్యావ్యవస్థ మరియు దాని యథాస్థితిని ప్రశ్నించునట్లు స్ఫూర్తి నింపడానికి మీకిష్టమైన పాఠం ద్వారా విమర్శనాత్మక విద్యా పద్ధతిని ఎలా ఉపయోగించుకుంటారు ?

*లేదా*

b) మీకిష్టమైన పాఠంలో విద్యార్థులకు సహకార అభ్యసనకు అవకాశం కల్పించడానికి స్కాఫోల్డింగ్ ఎలా సమకూర్చగలరు ?

22. a) విద్యార్థుల వ్యక్తిత్వ నిర్మాణంలో పరిణామాత్మక సంవహన కౌశల్యంయొక్క పాత్రను విశ్లేషించండి.

*లేదా*

b) నాణ్యతా కార్యనిర్వహణకు స్వీయ-అవగాహన ఎలా ఉపయోగపడను ? విశ్లేషించండి.

23. a) తరగతి యొకదానిని సంఘటించు నిర్మాణవాదపు తత్వాన్ని ఆధారంగా గల్గియున్నదని ఎలా గుర్తించగలరు ? ఉదాహరణలతో ముఖ్యాంకనం చేయండి.

*లేదా*

b) 'విద్యార్థి అభ్యసన' అను అతి ముఖ్యమైన ఉద్దేశంతోగల పాఠశాల నిర్వహణా వ్యవస్థలో ఈ కింది అంశాలు ఎటువంటి పాత్ర నిర్వహించాయి ? అనుటను మీ తర్ఫీదు కాలంలోని ( Teacher training ) అనుభవాల ఆధారంగా మూల్యాంకనం చేయండి.

(i) ప్లానింగ్ (ii) సంఘటించుట మరియు అనుకూలించుట

24. a) విద్యార్థులకు అనుభవాత్మక అభ్యసనను కలిగించడంలో అభ్యసనా సంపన్మూలాల పాత్రను ఉదాహరణలతో విశ్లేషించండి.

*లేదా*

b) మీరు ఎంపిక చేసుకున్న అభ్యసనా సంపన్మూలాల ఉపయోగాన్ని ఐదు క్షేత్రలలో స్వీయవలోకనానికి లోబరచుట ద్వారా విశ్లేషించండి.

25. a) 'పొజిషన్ పేపర్' తరగతి సంవహనమును మార్గదర్శనంచేయు ఏవేని ఐదు మూల సిద్ధాంతాలను మీ బోధనాభ్యాసపు కాలంలో ఎలా అలవరచుకున్నారు ? విశదీకరించండి.

*లేదా*

b) సవాళ్ళుగా ఎదురగు సందర్భాలనో / కార్యాలతో అర్థవంతంగా విద్యార్థులు పాల్గోనునట్లు ఎందుకుచేయాలి ? ఉదాహరణలతో వివరించండి.

26. a) వృత్తి నిరత ఉపాధ్యాయులుగా ఎదగడానికి దినచరి (డైరి) రాసెడి అలవాటు ఏ విధంగా తోడ్పడును ? మీ బోధనాభాసపు కాలంలోని అనుభవాల దృష్ట్యా వివరించండి.

*లేదా*

b) 'బహుకార్య చతుర అధ్యాపకులు' పురస్కారంకోసం ఉపాధ్యాయుడొకరని ఎంపికచేసే బాధ్యత మీకప్పగించడమైంది. మీ ఎంపికను ఎలా సమర్థించుకోగలరు ?